క్లుప్తంగా

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



సమ్మె నోటీసు అందిస్తున్న ఏఎన్ఎంలు

పెద్దశంకరంపేట(మెదక్): సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం నుంచి నిరవధిక సమ్మె నోటీసును ఏఎన్ఎంలు తహసీల్దార్ గ్రేస్‌బాయి, వైద్యులు వికాస్, వేదశ్రీలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం జులై 26న విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేసి, రెగ్యులరైజ్ చేయాలని మండల ఏఎన్ఎంల సంఘం అధ్యక్షురాలు ఎం.సుభాషిణి కోరారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు జ్యోతి, సంతోష, రాణి, రమాదేవి, లలిత, నాగమణి, శివలీల తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ నాయకుల సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: నియోజకవర్గంలో ఈనెల 16న ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెప్పారు. ఆయన మంగళవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 19న సీఎం కేసీఆర్ మెదక్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా ప్రారంభోత్సవాల అనంతరం మెదక్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారన్నారు. సీఎం సభకు పార్టీ కార్యకర్తలను తరలించేందుకు ప్రతీ మండలానికి ఒక ఇన్‌చార్జ్ నాయకున్ని పార్టీ నియమించిందన్నారు.

ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నక్షత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ మేరకు విజేతలకు జెడ్పీటీసీ విజయ్‌కుమార్ బహుమతులను అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జాల పోచయ్య, తాడెం శ్రీకాంత్, భరత్, బొమ్మేన శ్రీనివాస్, శివ, లింగం, మహేశ్, గరుగుల శ్రీనివాస్, యూత్ సభ్యులు శివ, అల్తాఫ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పుగొండలో జాతీయజెండాకు అవమానం



వెల్పుగొండలో కిందపడిన జెండా

టేక్మాల్(మెదక్): మండలంలోని వేల్పుగొండ గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం జెండా ఆవిష్కరణలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. సర్పంచ్ నారాయణ కొబ్బరికాయ కొట్టి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తున్న సమయంలో తాడు తెగి ఒక్కసారిగా జాతీయజెండా కింద పడింది. అనంతరం తాడును సరిచేసి జెండావిష్కరించారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి



నియామక పత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ మాసాయిపేట మండల నూతన అధ్యక్షుడిగా మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు స్వామిముదిరాజ్ అన్నారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య అందజేశారు. మండలంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని సంఘం బలోపేతానికి కృషిచేయాలని స్వామిముదిరాజ్ సూచించామన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: జెండావిష్కరిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు



నర్సాపూర్: క్యాంపు కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు, పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.



నర్సాపూర్(రూరల్): కాగజ్ మద్దూర్‌లో..



నర్సాపూర్‌లో కోర్టు ఎదుట జాతీయ జెండా ఎగుర వేస్తున్న జూనియర్ సివిల్‌జడ్జి అనిత



వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో ..



మనోహరాబాద్(తూప్రాన్): ఎంపీపీ కార్యాలయం వద్ద..



టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో ..



కౌడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో..



తూప్రాన్‌లో..



చిన్నశంకరంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద..



రామాయంపేట(మెదక్): జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



చిలప్‌చెడ్‌లో ..



శివ్వంపేటలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ..



కొల్చారం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



హవేళీఘనపూర్: జెండావిష్కరిస్తున్న ఎంపీపీ నారాయణరెడ్డి



రేగోడ్‌లో..



పాపన్నపేట(మెదక్): ఎంపీపీ కార్యాలయం వద్ద..



పెద్దశంకరంపేటలో..



అల్లాదుర్గం(మెదక్): స్వాతంత్ర్య సమరయోధుడిని సన్మానిస్తున్న నేతలు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని ముసాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు యాదుల్‌హుస్సేన్, నాయకులు అడివయ్య, నర్సింలు, గంగారం, కిష్టయ్య తదితరులున్నారు.



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ గెలుపుకు అందరూ కృషి చేయాలి

చేగుంట(తూప్రాన్): దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడియారం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం చేయాల్సిన పనులను గురించి మండల నాయకులతో చర్చించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు పెంటారెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీరాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సంజీవ్, బాల వెంకన్న, దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 102 దరఖాస్తులు

రామాయంపేట(మెదక్): రామాయంపేట ఎక్సైజ్ పరిధిలో 15 మద్యం దుకాణాలకు 102 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సీఐ జయసుధ తెలిపారు. టెండర్లు దాఖలుకు ఈ నెల 18వ తేదీ వరకు సమయం ఉందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

చేసిన పనులతోనే గుర్తింపు

శివ్వంపేట(నర్సాపూర్): పదవి కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేసిన పనులతోనే గుర్తింపు ఉంటుందని ఎంపీపీ హరికృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ఎదుల్లాపూర్‌లో పంచాయతీ పాలకవర్గం సభ్యులకు కేహెచ్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కేహెచ్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు కల్లూరి హన్మంత్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎస్ఐ రవికాంత్‌రావ్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ దశరథ్, ఉపసర్పంచ్ పాండురంగం, వార్డు సభ్యులు, కార్యదర్శి రాఘవేంద్రభట్టాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తచెరువు తండా పరిధిలో జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటారు. జెడ్పీటీసీ కవిత, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీటీసీ సునీత, సర్పంచ్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఏపీఓ మహిపాల్ రెడ్డి మొక్కలు నాటారు.



కొల్చారం(నర్సాపూర్): మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలి

చేగుంట(తూప్రాన్): సంఘంలోని యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని చేగుంట పట్టణ యూత్ అధ్యక్షుడు సతీశ్ అన్నారు. మంగళవారం పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించి, యూత్ అధ్యక్షుడిగా మ్యాకల సతీశ్, కార్యదర్శిగా యశ్వంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షులు మధుసూధన్, శ్రీరాములు, చాట్ల సంతోశ్, నాగరాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చేగుంట(తూప్రాన్): పద్మశాలీ యూత్ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న సతీశ్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని చేనేత సహకార సంఘం ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడిగా ఎన్నికైన పద్మ నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దుర్గేశ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పద్మాసుభాశ్, సహాయ కార్యదర్శులుగా గోవర్దన్, జోగినాథం, కోశాధికారిగా వీరేశం, ప్రచార కార్యదర్శిగా నారాయణ, సలహాదారులుగా వెంకటేశం, రమేశ్‌బాబు, పిచ్చుకె గంగారాం, వెంకటనారాయణ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జయరాములు, తదితరులు హాజరైనట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ సన్మానం

రామాయంపేట(మెదక్): మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను మంగళవారం గ్రామ యువకులు సన్మానించారు. ఈ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ టీచర్లు ఓపికగా చదువు చెప్తున్నారన్నారు.

◆ నియామకం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడిగా రాజిపేట గ్రామానికి చెందిన గాండ్ల కృష్ణముదిరాజ్‌ను జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య నియమించారు. మంగళవారం మెదక్‌లో అతనికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి స్వామి, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

◆ విరాళం

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని రామంతపూర్ తండాలో నిర్మించతలపెట్టిన సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి ఎంపీపీ హరికృష్ణ మంగళవారం రూ.20 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు రవినాయక్, హర్షనాయక్ తదితరులు ఉన్నారు.

◆ ఓటుహక్కు వినియోగంపై అవగాహన

కొల్చారం(నర్సాపూర్): భారత ఎన్నికల సంఘం ద్వారా మంగళవారం మండలంలోని రంగంపేటలో సంచార ప్రదర్శన వాహనం ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

◆ విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు చదువులు, క్రీడల్లో పోటీతత్వాన్ని పెంచుకుని ఉన్నతంగా రాణించాలని కాంగ్రెస్ నాయకుడు, సోమక్కపేట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని చిట్కుల్ శివారులోని కేజీబీవీలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు తన తల్లి పట్లోళ్ల సుశీల జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో చిట్కుల్ మాజీ సర్పంచ్ భూమయ్య, ఆంజనేయులు గుప్తా, విఠల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, పద్మలత, శారద పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయండి

రేగోడ్(మెదక్): రేగోడ్ శివారులో వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోవడంతో రైతులు ఇబ్బందులు పాడుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్న వ్యవసాయ కనెక్షన్ల ద్వారా సుమారు 30 ఎకరాల భూమికి సాగు నీరు అందడం లేదు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని, ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించగలరని కోరారు.